క్లుప్తంగా

18న కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్ పరీక్ష

జడ్చర్ల టౌన్: మండలంలోని మాచారం వద్ద ఉన్న నాగర్‌కర్నూల్ గిరిజన బాలుర డిగ్రీ కళాశాలలో గిరిజన గురుకుల ప్రతిభ కళాశాలల్లో చేరేందుకు నిర్వహించే కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రవేశ పరీక్ష ఈ నెల 18న నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ మంజుల తెలిపారు. 309మంది పరీక్ష రాయనున్నట్లు వెల్లడించారు. పరీక్షకు కావాల్సిన ఏర్పాట్లు అన్ని చేశామన్నారు. పరీక్ష రాసే వారు ఉదయం 8గంటల వరకు కేంద్రానికి చేరుకోవాలని, హాల్‌టికెట్, ఆధార్‌కార్డు, బ్లూ లేదా బ్లాక్‌పెన్ తీసుకురావాలని సూచించారు.

కార్యకర్తల వెన్నంటే ఉంటా..

హన్వాడ: పార్టీ అధికారంలో లేకపోయినా కార్యకర్తల వెన్నంటే ఉంటానని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. గురువారం మండలంలోని మునిమోక్షం చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త కృష్ణయ్య తల్లి మృతిచెందంతో అంత్యక్రియలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలతో మాట్లాడారు.

ఎస్‌ఐని సన్మానించిన నాయకులు

మహమ్మదాబాద్: ఎస్‌ఐగా బాధ్యతలు స్వీకరించిన శేఖర్‌రెడ్డిని గురువారం పోలీస్‌స్టేషన్‌లో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాములు, జితేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు సత్కరించారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ బాలయ్య, శాంతి, పుల్లారెడ్డి, రహీం, వేణు, నాగయ్య, గోపాల్, వెంకటేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవ కమిటీ చైర్మన్‌గా రవీందర్‌శర్మ

అడ్డాకుల: మండలంలోని కందూర్ సమీపంలో రామలింగేశ్వరస్వామి దేవాలయం ఉత్సవ కమిటీని దేవాదాయశాఖ అధికారులు ప్రకటించారు. గత ప్రభుత్వ హయాం నుంచి కొనసాగుతున్న కమిటీ సభ్యులు ఇటీవల తమ పదవులకు రాజీనామా చేశారు. ఈనేపథ్యంలో త్వరలో ఆలయం వద్ద బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్న నేపథ్యంలో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ఆదేశాలతో ఉత్సవ కమిటీని ప్రకటించారు. చైర్మన్‌గా రవీందర్‌శర్మ, సభ్యులుగా తోకల దామోదర్‌రెడ్డి, రాములు, గట్టు బుచ్చన్నగౌడ్, ఆకుల శ్రీనివాసులు, వర్ల మనోహర్, దోమ కర్రెన్న, తోట రాధాకృష్ణ, పిల్లి కృష్ణయ్య, తోకలి రమేష్, కొత్త చంద్రయ్య, గుడిబండ శ్రీనివాస్‌రెడ్డి, వల్లూరి చంద్రమౌళి, అప్పన్నపల్లి రాంచంద్రయ్యలను ఎంపిక చేశారు. ఆలయం వద్ద ఉత్సవాలు ముగిసిన తర్వాత కొత్త పాలకమండలి ఏర్పాటయ్యే అవకాశం ఉంది. ఇందులో చైర్మన్ మినహా సభ్యుల్లో కొన్ని మార్పులు చేసి కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం.

పాఠశాలల తనిఖీ

దేవరకద్ర: మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలను అధికారుల బృందం గురువారం తనిఖీ చేశారు. ఉన్నత పాఠశాలలో చదివే పదో తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్కులకు సంబంధించిన ప్రాజెక్టు పుస్తకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, విద్యార్థులతో వారు మాట్లాడారు. ప్రధానోపాధ్యాయుల బృందం ఇన్‌చార్జ్ బలరాం, సభ్యులు శేఖరయ్య, శర్మ, లచ్చయ్య, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

శిక్షణతోనే యువతకు స్వయం ఉపాధి



భూత్పూర్: ఉన్నత విద్యను అభ్యసించిన యువతకు వివిధ రంగాల్లో స్వయం ఉపాధి కల్పన కోసం శిక్షణ ఇస్తున్నట్లు పీఆర్‌డీఐఎస్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు ఎస్. వెంకోరెడ్డి తెలిపారు. గురువారం మున్సిపాలిటీలోని అమిస్తాపూర్‌లో దీన్‌దయాళ్ ఉపాధ్యాయ కేంద్రంలో చేప పిల్లల పెంపకం, చేపల పెంపకం, ఆధునిక వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించడానికి శిక్షణా తరగతులను ప్రారంభించారు. 45 రోజుల పాటు 45 మంది ఉన్నత విద్యనభ్యసించిన విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.

నేడు నవాబుపేటలో న్యాయ యాత్ర

నవాబుపేట: మండలంలో ఏఐసీసీ ప్రత్యేక ఆహ్వానితుడు వంశీచంద్‌రెడ్డి చేపట్టిన న్యాయ యాత్ర శుక్రవారం మండలంలో కొనసాగుతుందని పీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. పర్వతాపూర్ మైసమ్మ దేవాలయం నుంచి తీగలపల్లి, కాకర్‌పహడ్, కారుకొండ, రుద్రారం నుండి నవాబుపేట చేరుకుంటుందని వివరించారు. అనంతరం మండల కేంద్రంలో కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. పార్టీ శ్రేణులు తరలి రావాలని కోరారు.

గిరిజన దార్శనికుడు సేవాలాల్



జడ్చర్లలో భోగ్‌బండార్ నిర్వహిస్తున్న గిరిజనులు

రాజాపూర్: సంచార జీవితం గడిపే బంజారాలకు అద్భుతజీవిత మార్గాలను బోధించి స్థిరనివాసం ఏర్పరుచుకునేలా చేసి ఆధ్యాత్మికత వైపు నడిపించిన గిరిజన దార్శనికుడు సంత్ సేవాలాల్ అని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సంత్‌సేవాలాల్ జయంతి సందర్భంగా భోగ్‌బండార్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

అడ్డాకుల: మూసాపేట మండలం సూర్తితండాలో గురువారం సాయంత్రం సంత్ సేవాలాల్ జయంతిలో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు. చిత్రపటం వద్ద పూలమాల వేసి నివాళులర్పించారు.

తిమ్మాయిపల్లి తండాలో..

అడ్డాకుల మండలం తిమ్మాయిపల్లి తండాలో సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యుడు రాజశేఖర్‌రెడ్డి, విండో అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఖాజాఘోరీ, కిషన్‌నాయక్ పాల్గొన్నారు.

జడ్చర్ల టౌన్: సంత్‌సేవాలాల్ జయంతిని నియోజకవర్గకేంద్రంలో ఘనంగా నిర్వహించారు. సిగ్నల్‌గడ్డ నుంచి జడ్చర్ల–మహబూబ్‌నగర్ దారిలోని బొంగురాలగుట్ట తుల్జాభవాని దేవాలయం వరకు గిరిజనులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తుల్జాభవాని ఆలయం వద్ద భోగ్‌బండారు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. కాగా కాంగ్రెస్‌నాయకులు వంశీచంద్‌రెడ్డి, దుష్యంత్‌రెడ్డి, సందీప్‌రెడ్డి ఫ్లైఓవర్ వద్ద ర్యాలీకి స్వాగతం పలికి గిరిజనులకు శుభాకాంక్షలు తెలిపారు.

మహమ్మదాబాద్: సంత్‌సేవాలాల్ జయంతిని గురువారం మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. చీకర్లబండతండా, మంగంపేట్‌తండా, షేక్‌పల్లితండా, పెద్దతండాలో ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళి

భూత్పూర్: మండలంలోని కొత్తూర్, పెద్దతండాలతో పాటు మండల కేంద్రంలో సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చల్లా వంశీచందర్‌రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి హాజరయ్యారు.

దేవరకద్ర: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం సంత్ సేవాలాల్ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీపీ రమాదేవి, సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఎంపీఓ శ్రీనివాసరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, ఈఓ సీత్యానాయక్ పాల్గొన్నారు.

బాలానగర్: మండలంలోని పెద్దాయపల్లి ముఖ్య కూడలిలోని సేవాలాల్, మేరామ్మ ఆలయం వద్ద గురువారం సేవాలాల్ జయంతి ఘనంగా నిర్వహించారు.

కోయిల్‌కొండ: కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు అండగా నిలుస్తుందని నారాయణపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కుంభం శివకుమార్‌రెడ్డి అన్నారు. సేవాలాల్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీరామకొండ సమీపంలో సేవాలాల్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో రాజునాయక్, రవినాయక్, థావుర్యానాయక్, చంద్రానాయక్ తదితరులు పాల్గొన్నారు.



రాజాపూర్‌లో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి



దేవరకద్ర తహసీల్దార్ కార్యాలయంలో..



జిల్లా కేంద్రంలో నిర్వహించిన శోభాయాత్రలో పాల్గొన్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్



సూర్తితండాలో సేవాలాల్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి



కోయిలకొండలో మాట్లాడుతున్న శివకుమార్‌రెడ్డి

బాధ్యతలు స్వీకరించిన అధికారులు

మహమ్మదాబాద్: మండల తహసీల్దార్‌గా తిరుపతయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. నారాయణపేట జిల్లా కార్యాలయంలోని ఏఓగా పనిచేస్తున్న ఆయనను ప్రభుత్వం బదిలీపై మండల తహసీల్దార్‌గా నియమించింది. ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ యేసయ్య ఉద్యోగ విరమణ దగ్గరల్లో ఉండటంతో ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో ఆయనను మహబూబ్‌నగర్ జిల్లా కార్యాలయానికి బదిలీపై పంపించారు.

జడ్చర్ల: మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని గురువారం విధుల్లో చేరిన మున్సిపల్ కమిషనర్ రాజయ్య తెలిపారు. విధుల్లో చేరిన కమిషనర్‌ను కౌన్సిలర్లు, నాయకులు సన్మానించి స్వాగతం పలికారు.

జడ్చర్ల టౌన్: మండల ఎంపీడీఓగా బాల్‌రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు కార్యాలయ సూపరింటెండెంట్, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ వెంకట్‌ప్రసాద్ బాధ్యతలను అప్పగించారు. రంగారెడ్డిజిల్లా నుంచి ఆయన బదిలీపై ఇక్కడకు వచ్చారు.

పట్టణంలో పోలీసుల తనిఖీలు

మహబూబ్‌నగర్ క్రైం: నంబర్ ప్లేట్ సక్రమంగా లేని ద్విచక్ర వాహనాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టారు. రూరల్ పోలీసులు గురువారం జిల్లా కేంద్రంలో తనిఖీ నిర్వహించారు. సరైన నంబర్ ప్లేట్ లేని 58ద్విచక్ర వాహనాలు గుర్తించి వాటికి సరైన నంబర్ ప్లేట్స్ ఏర్పాటు చేసిన తర్వాత వదిలిపెట్టారు. ఇందులో మూడు బైక్‌లను సీజ్ చేసినట్లు రూరల్ ఎస్‌ఐ విజయ్‌కుమార్ తెలిపారు. రోడ్డుపై నడిపే ద్విచక్రవాహనదారుడు ఎవరైనా వాహనానికి సరైన నంబర్‌ప్లేట్‌తో పాటు పత్రాలు తప్పక వెంట పెట్టుకోవాలన్నారు.

పంచముఖి దేవాలయ వార్షికోత్సవం



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రంలోని శ్రీనివాసకాలనీలోగల పంచముఖి ఆంజనేయస్వామి దేవాలయం 20వ వార్షికోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం ఆంజనేయస్వామివారికి ప్రాతఃకాల పూజలు, దీక్షా హోమం, శ్రీవిశాలాక్షి విశ్వేశ్వర స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అర్చన, రుద్రహోమం, మహామంగళహారతి, మంత్ర పుష్పములు, సాయంత్రం ప్రదోష పూజలు, నవగ్రహ హోమం, కుంకుమార్చన, కల్యాణోత్సవం, పల్లకీసేవ నిర్వహించారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పూజల్లో భాగంగా శుక్రవారం శ్రీదేవి, భూదేవి సహిత లక్ష్మీవేంకటేశ్వరస్వామికి అభిషేకం, మహాసుదర్శన హోమం, కల్యాణోత్సవం తదితర పూజలు, రథోత్సవం ఉంటాయని, భక్తులు పాల్గొనాలని కమిటీ ప్రతినిధులు కోరారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

భూత్పూర్: మండలంలోని పలు అభివృద్ధి పనులకు గురువారం ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. కర్వెన, చౌళ్లతండా, పాత మొల్గరలో ఎమ్మెల్యేను ఘనంగా స్వాగతం పలికారు. కర్వెన, చౌళ్లతండా, పాత మొల్గర, మద్దిగట్లకు, ఎల్కిచర్లలో ఏర్పాటు చేసిన సీసీ రోడ్ల పనులకు ఎమ్మెల్యే ప్రారంభించారు. రాబోయే రోజుల్లో గ్రామాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని, తాగునీరు, డ్రైయినేజీ, సీసీరోడ్లు ఏర్పాటు చేసి మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రభాకర్, పీఆర్‌ఏఈ స్వామి, ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహారెడ్డి, నర్సింహులు, హర్యానాయక్, విజయ్‌గౌడ్ పాల్గొన్నారు.



కర్వెనలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

క్రైస్తవులపై దాడులను అరికట్టాలి



మాట్లాడుతున్న పాస్టర్స్ ఫెలోషిప్ ప్రతినిధులు

స్టేషన్ మహబూబ్‌నగర్: క్రైస్తవులపై దాడులను అరికట్టాలని మహబూబ్‌నగర్ పాస్టర్స్ ఫెలోషిప్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో గురువారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఇటీవలే జన్వాడలో మెథడిస్ట్ చర్చ్‌పై మతోన్మాదశక్తులు దాడిచేయడాన్ని పాస్టర్స్ ఫెలోషిప్ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. చర్చిలో కర్రలతో, రాడ్లతో కొట్టడం హేయమైన చర్య అని, ప్రజాప్రతినిధులు ఈ దాడికి సహకరించడం ప్రభుత్వ వైఫల్యమని ఆరోపించారు. దాడిచేసిన వారిని వెంటనే అరెస్టు చేసి, రాష్ట్రమంతటా భద్రతా చర్యలను పటిష్ఠం చేయాలని కోరారు. సమావేశంలో అధ్యక్షుడు రెవ. ఏసుపాదం, కార్యదర్శి సుందర్‌పాల్, బీఎస్.పరంజ్యోతి, ఎఫ్రాయిం, విద్యాసాగర్, ప్రకాశ్, నాగరాజు, సామ్యూల్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి



తెలంగాణ చౌరస్తాలో నిరసన తెలుపుతున్న ఐక్య పోరాటాల సంఘాల నాయకులు

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: కేంద్ర రైతు, కార్మిక సంఘాల పిలుపు మేరకు శుక్రవారం నిర్వహించే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.

మహబూబ్‌నగర్ న్యూటౌన్: జిల్లాలో పని చేస్తున్న రెండవ ఏఎన్‌ఎంలను రెగ్యులర్ చేయాలని కోరుతూ శుక్రవారం సమ్మెలో పాల్గొనేందుకు డీఎంహెచ్‌ఓ కృష్ణకు సమ్మె నోటీసును అందజేశారు. కేంద్ర కార్మిక సంఘాలు, రైతు సంఘాలు తలపెట్టిన బంద్‌లో పాల్గొని జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రాములు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కురుమూర్తి, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ పిలుపునిచ్చారు.శుక్రవారం ఉదయం 10 గంటలకు టౌన్‌హాల్ నుంచి ర్యాలీ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.

హన్వాడ: కార్మికుల కోసం దేశవ్యాప్తంగా చేపడుతున్న సమ్మెను విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రాములు తెలిపారు. గురువారం మండలంలోని టంకర, తిరుమలగిరి, యారోనిపల్లిలో ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు.



చిన్నచింతకుంటలో బీడీ ఫ్యాక్టరీ యజమానులకు నోటీస్ అందజేస్తున్న కార్మికులు

యాజమానులకు సమ్మె నోటీస్ అందజేత

చిన్నచింతకుంట: కార్మిక సంఘాలు చేపట్టిన భారత్ బంద్ కార్యక్రమానికి బీడీ ఫ్యాక్టరీ యాజమానులు సహకరించాలని తెలంగాణ కార్మిక సంఘాల సమైఖ్య జిల్లా కార్యదర్శి యాదగిరి బీడీ ఫ్యాక్టరీ యాజమానులను కోరారు. గురువారం బీడీ కార్మికులతో కలిసి ఫ్యాక్టరీ యాజమానులకు సమ్మె నోటీస్ అందజేశారు.

జడ్చర్ల టౌన్: దేశవ్యాప్త గ్రామీణ భారత్ బంద్‌కు సహకరించాలని మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎస్.రాజయ్యకు మున్సిపల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ కోరారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఆయనను కలిశారు.

బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

స్టేషన్ మహబూబ్‌నగర్: ఈనెల 19 నుంచి ప్రారంభంకానున్న మన్యంకొండ లక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వానపత్రికను గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డికి ఆలయ చైర్మన్ అళహరి మధుసూదన్‌కుమార్, పర్యవేక్షణ అధికారి నిత్యానందాచారి అందజేశారు. దేవాలయ అర్చకులు ఎమ్మెల్యేకు స్వామివారి శేషవస్త్రం, ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో అర్చకులు రాజేష్, హరీష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ చైర్మన్‌గా లక్ష్మీనారాయణ



గండేడ్: ఉమ్మడి గండేడ్ మండల పీఏసీఎస్ చైర్మన్‌గా లక్ష్మీనారాయణ తాత్కాలికంగా కొనసాగాల్సిందిగా ఉత్తర్వులు జారీ అయ్యాయి. గతంలో చైర్మన్‌గా కమతం శ్రీనివాస్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అప్పట్లో బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో అతనిపై సభ్యులు అవిశ్వాసం పెట్టాల్సిందిగా తీర్మానించారు. అంతకు ముందే ఆయనపై అవిశ్వాసానికి ప్రయత్నించగా సమయం కాకపోవడంతో దాన్ని సభ్యులు ఉపసంహరించుకున్నారు. అతను పార్టీ మారడంతో తిరిగి గతేడాది అక్టోబరు 31న అవిశ్వాసం పెట్టారు. నవంబరు 18, 2023 అవిశ్వాసం పెట్టి కమతం శ్రీనివాస్‌రెడ్డిని చైర్మన్‌గా తొలగిస్తూ వైస్‌చైర్మన్ లక్ష్మీనారాయణను తాత్కాలిక అధ్యక్షుడిగా నియమించారు. దీనిపై శ్రీనివాస్‌రెడ్డి సహకార సంఘం ట్రిబ్యునల్‌కు వెళ్లి తిరిగి తనే కొనసాగేలా జనవరి 23న ఉత్తర్వులు తెచ్చుకున్నారు. దీన్ని సవాల్ చేస్తూ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ హైకోర్టుకు వెళ్లారు. దీంతో అతనే తాత్కాలిక అధ్యక్షుడిగా కొనసాగాలని ఈనెల 5న ఉత్తర్వులిచ్చారు. ఈమేరకు ఆయన తాత్కాలిక చైర్మన్‌గా గురువారం బాధ్యత తీసుకున్నారు.

డీపీఆర్‌ఓను సన్మానించిన జర్నలిస్టులు

స్టేషన్ మహబూబ్‌నగర్: కొత్తగా బాధ్యతలు చేపట్టిన డీపీఆర్‌ఓ శ్రీనివాస్‌కు గురువారం పలువురు జర్నలిస్టులు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానం చేశారు. తెలంగాణ ఉ ర్దూ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అబ్దుల్‌జకీ, కార్యదర్శి మొహసిన్ పాషఖాద్రీ, రఫీక్ పటేల్, యాదగిరి పాల్గొన్నారు.

ఆలయం ప్రారంభోత్సవం

నవాబుపేట: మండలంలోని పోమాల్‌లో అనంతపద్మనాభస్వామి ఆలయం ప్రారంభోత్సవం నిర్వహించారు. మూడు రోజులు ప్రతిష్ట పూజలు నిర్వహించి, గురువారం భక్తులకు దర్శనం కల్పించారు. గుజరాత్‌కు చెందిన సుధీర్ పాండ్య హైదరాబాద్‌లో వచ్చి స్థిరపడ్డారు. పోమాల్‌లో పొలం కొనుగోలు చేసి అందులో దేవాలయం నిర్మించినట్లు ఆయన తెలిపారు.

ప్రవేశ పరీక్షకు శిక్షణ

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో బీకాం మూడో సంవత్సరం విద్యార్థులకు ఎంకాం ఉచిత ప్రవేశ పరీక్షకు ఉచిత శిక్షణ గురువారం నుంచి ప్రారంభమైంది. ఇందులో విద్యార్థుల పై చదువులకు సంబంధించిన అవగాహన కల్పించనున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పద్మావతి, హెచ్‌ఓడీ ఈశ్వరయ్య, సులమాన్, నాగరాజుచారి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి గ్రామస్తులు సహకరించాలి

గండేడ్: గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని వెన్నాచేడ్ ప్రత్యేకాధికారి శంకర్‌నాయక్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని వెన్నాచేడ్‌లో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో సమస్యలు, వాటి పరిష్కారానికి సూచనలు అందించాలని అన్నారు. అత్యవసర పనులకు ప్రాధాన్యతనివ్వాలని తెలిపారు. తాగునీటి అవసరాలకు ముందుగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని, వేసవి సమీస్తున్న నేపథ్యంలో నీటిని పొదుపుగా వాడడంతో పాటు నీటి కొరత రాకుండా గ్రామస్తులు ఉన్న వనరులు సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. పారిశుధ్యం సమస్య తలెత్తకుండా పంచాయతీ కార్యదర్శి సరైన చర్యలు తీసుకోవాలన్నారు. మురుగు కాల్వల్లో మురుగు ఉండకుండా ఎప్పటికప్పుడు సిబ్బందిచే నివారణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి కలీం, మాజీ సర్పంచ్‌లు పుల్లారెడ్డి, గోపాల్, అంగన్‌వాడీ టీచర్లు రామేశ్వరమ్మ, విజయమ్మ, బిచ్చమ్మ, పులిందర్‌రెడ్డి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి శంకర్‌నాయక్

పంచాయతీ కార్మికులకు సన్మానం



తుంకినీపూర్‌లో కార్మికులను సత్కరిస్తున్న తహసీల్దార్ బ్రహ్మంగౌడ్



దేవరకద్రలో..

అడ్డాకుల: మూసాపేట మండలం తుంకినీపూర్‌లో ప్రత్యేకాధికారి బ్రహ్మంగౌడ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. స్పెషల్ శానిటేషన్ కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్మికులు కాశీం, కృష్ణయ్యలను శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో కార్యదర్శి అఖిల్, హెచ్‌ఎం లక్ష్మణ్‌గౌడ్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు. మూసాపేట పంచాయతీ కార్యాలయం వద్ద ప్రత్యేకాధికారి లక్ష్మణ్‌గౌడ్‌ను గ్రామస్తులు శాలువాతో సత్కరించారు.

గండేడ్: మండలంలోని వెన్నాచేడ్ పంచాయతీ కార్మికులను రిటైర్డు హెచ్‌ఎం వెంకట్‌రెడ్డి తన సతీమణి రాములమ్మ వర్ధంతి సందర్భంగా సిబ్బందిని శాలువాతో సన్మానించారు.

దేవరకద్ర: మేజర్ పంచాయతీలో పని చేసే పారిశుధ్య కార్మికులను గురువారం మండల అధికారులు ఘనంగా సన్మానించారు. ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా గ్రామ సభలో ఎంపీడీఓ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కార్మికులను సన్మానం చేసి వారి సేవలను కొనియాడారు.

కౌకుంట్ల మండల కేంద్రంలో గురువారం పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు.

స్కాలర్‌షిప్‌కు విద్యార్థుల ఎంపిక



స్కాలర్‌షిప్‌లకు ఎంపికైన విద్యార్థులు

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు సంతూర్ ఉమెన్ స్కాలర్‌షిప్‌కు ఎంపికయ్యారు. ఇందులో కళాశాలలో చదువుతున్న 30 మంది బీఏ, బీకాం విద్యార్థులు ఉన్నట్లు ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ తెలిపారు. వీరికి ప్రతి నెల రూ.2వేల చొప్పున 3సంవత్సరాల డిగ్రీ రూ.72వేల స్కాలర్‌షిప్ అందనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మొత్తాన్ని విద్యార్థులు విద్యకు ఉపయోగించుకుని, జీవితంలో ఉన్నతంగా ఎదగాలని సూచించారు.

సైబర్‌నేరాలపై అవగాహన అవసరం

నవాబుపేట: సైబర్ నేరాలపై అవగాహన అవసరమని సైబర్ క్రైం సీఐ గోపాల్ సూచించారు. గురువారం మండలంలోని యన్మన్‌గండ్ల జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులకు అవగాహన కల్పించారు. సాధ్యమైనంత వరకు మొబైల్ ఫోన్‌కు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు.

పరామర్శ

స్టేషన్ మహబూబ్‌నగర్: టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్‌ముదిరాజ్ తండ్రి గోవర్ధన్ అనారోగ్యంతో గురువారం మృతిచెందారు. మృతదేహాన్ని సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్‌రెడ్డి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌తోపాటు ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.